బడిబాట ప్రచారజాతను ప్రారంభిస్తున్న డీఈవో జ్ఞానేశ్వర్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: డీఈవో

గిర్మాజీపేట, జూన్ 3: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కమిటీ పిలుపుమేరకు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట ప్రచారజాత కార్యక్రమాన్ని డీఈవో జ్ఞానేశ్వర్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు టీఎస్‌యూటీఎఫ్ చేస్తున్న సేవలు, కృషిని అభినందించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్‌ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, మర్రి అన్నాదేవి, కోశాధికారి ఎస్ఏ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో చేర్పించాలి

ఖానాపురం: పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఖానాపురం, బుధరావుపేటలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుజనాప్రసాద్, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, రేణుక, రవీందర్, కరుణాకర్, రమేశ్, రవూఫ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

మంజూరు పత్రాలు అందజేస్తున్న యశస్వినీరెడ్డి

రాయపర్తి, జూన్ 3: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని 40 గ్రామ పంచాయతీలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి, జిల్లా మత్స్యశాఖాధికారి ఏ నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, ఎంపీవో కూచన ప్రకాశ్, సీడీపీవో డెబోరా, నాయకులు హామ్యానాయక్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

ఖిలావరంగల్, జూన్ 3: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకుడు, సహకార శాఖ రిజిస్ట్రార్ కే సురేంద్రమోహన్ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ సత్యశారద, డీసీపీ ప్రభాకర్‌తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్షించారు. రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గణాంకాల ప్రకారం రాష్ట్రంలో రోజు 70 ప్రమాదాలు, 20 మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. దేశంలో మన రాష్ట్రం ఐదో స్థానంలో ఉందన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టర్ డాక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా సమీక్షిస్తూ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సమావేశంలో రవాణా శాఖ అధికారులు పురుషోత్తం, శోభన్‌బాబు, జిల్లా ఆర్‌అండ్‌బీ అధికారి రమేశ్, డీఈ వో జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

సప్లిమెంటరీ ప్రయోగ పరీక్షలు ప్రారంభం

గిర్మాజీపేట, జూన్ 3: ఇంటర్ సప్లిమెంటరీ ప్రయోగ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం సెషన్‌లో 8, మధ్యాహ్నం సెషన్‌లో 4 గైర్హాజరైనట్లు డీఐఈవో శ్రీధర్‌సుమన్ తెలిపారు. మొదటి రోజు మొత్తం 28 మంది విద్యార్థులకు 16 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

PLOT FOR SALE
★Hnk గోపాలపూర్ భద్రకాళి కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఈస్ట్ ఫేసింగ్ 300 స్క్వేర్ యార్డ్స్ 30 ఫీట్ల రోడ్డు మంచి వాస్తు క్లియర్ టైటిల్ గల ప్లాటు అమ్మబడును No Brokers cont : 8790501225 and 99499 12347.
NTW-337079

WATER PROOFING
★శ్రీ వెంకటేశ్వర వాటర్ ప్రూఫింగ్ వాటర్ లీకేజీ టెక్నిషియన్ నిర్ధారించి చేయబడును. ఓల్డ్ & న్యూ బిల్డింగ్ సొల్యూషన్స్- SS కన్స్ట్రక్షన్స్, Wgl.ప్రో, శ్రీకాంత్ 9014012652.
NTW-336940

PLOTS FOR SALE
★ఆల్ డెవలప్‌మెంట్ D.T.C.P లే-అవుట్, 1) వరంగల్, 2) ఘట్‌కేసర్, 3) బెంగుళూర్, 4) బొంబాయి, 5) విజయవాడ - HYD హైవేలలో తక్కువ ధరకు లభించును. సెల్: 9989552041, 7095401585
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నాణ్యమైన విత్తనాలే రైతు నేస్తాలు

- ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త సంధ్యకిశోర్
- నాణ్యమైన విత్తనం-రైతన్న నేస్తం కార్యక్రమం
- అన్నదాతలకు సూచనలు

నల్లబెల్లి: రైతులకు విత్తనాలు అందజేస్తున్న శాస్త్రవేత్త సంధ్యకిశోర్

నల్లబెల్లి/దుగ్గొండి, జూన్ 3: నాణ్యమైన విత్తనాలే రైతు నేస్తాలు అని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ సంధ్యకిశోర్ అన్నారు. వానకాలం సాగు ప్రారంభమైన తరుణంలో సాగు విషయంలో రైతులు వాడాల్సిన నాణ్యమైన విత్తనాలపై మండలకేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విత్తన సాగులో తీసుకోవాల్సిన మెళకువలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సోనా వరి రకాన్ని జూలై మాసంలో విత్తుకోవాలని, మధ్యకాలిక రకాలైన సిద్ధి, సాంబమసూరి వంటి రకాలను ముందస్తుగా విత్తుకోవాలని సూచించారు. అలాగే, ఆరుతడి పంటలు పూర్తిగా భూమిలో తేమ ఉన్నప్పుడు జూలై 15 తర్వాత విత్తుకోవాలన్నారు. కంది సాగు చేసే రైతులు పంట పొలాల్లో బోదెలు ఏర్పాటు చేసుకుని విత్తుకోవాలని వివరించారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. అలాగే, అధిక దిగుబడి ఇచ్చే నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని శాస్త్రవేత్త సంధ్యకిశోర్ రైతులకు సూచించారు. దుగ్గొండి మండలకేంద్రంలోని రైతు వేదికలో ప్రాంతీయ పరిశోధన సంస్థ ఉత్పత్తి చేసిన సిద్ధి వరి రకం విత్తనాలను 36 మంది, తెలంగాణ కంది 2 రకం విత్తనాలను 18 మంది రైతులకు పంపిణీ చేశారు.

భూసార పరీక్షలతో విస్తృత ప్రయోజనాలు

నెక్కొండ/సంగెం/గీసుగొండ: భూసార పరీక్షలతో రైతులకు విస్తృత ప్రయోజనాలు చేకూరుతాయని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ పి.రత్నకుమార్, నర్సంపేట ఏడీఏ దామోదర్‌రెడ్డి అన్నారు. నెక్కొండ మండలంలోని చందుగొండ, బంజరుపల్లి, నెక్కొండలో మామూనూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. రైతులు వేరుశనగ, నువ్వులు, కుసుమలు, పొద్దుతిరుగుడు పంటలు సాగు చేసేందుకు విధిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పత్తి, మక్కజొన్న, వరి విత్తనాలు నాటే ముందు విత్తనశుద్ధి చేయాలన్నారు. అలాగే, నాణ్యమైన విత్తనం–రైతన్న నేస్తం కార్యక్రమంలో భాగంగా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సంగెం రైతు వేదికలో విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సతీశ్‌చంద్ర మాట్లాడుతూ పంటల సాగులో నాణ్యమైన విత్తనాలు వాడినప్పుడే దిగుబడి పెరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల రైతులకు వరి, కంది విత్తనాలు పంపిణీ చేశారు. గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో శాస్త్రవేత్త సతీశ్‌చంద్ర మాట్లాడుతూ కల్తీ విత్తనాలు కాకుండా నాణ్యమైన విత్తనాలను రైతులు విత్తుకోవాలని సూచించారు. మండలంలో 32 మందికి వరి, 16 మందికి కంది విత్తనాలు అందజేశామన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

ఖానాపురం, జూన్ 3: రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రఘుపతి, ఏవో శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని కొత్తూరులో సిగ్నేచర్ సీడ్స్ షాపును మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు, లైసెన్స్‌ను పరిశీలించారు. గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలనే విక్రయించాలని సూచించారు. ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే షాపును సీజ్ చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు విధిగా రసీదు అందించాలన్నారు.

వరికోత మిషన్ దగ్ధం

ఖానాపురం, జూన్ 3: అనుమానాస్పదస్థితిలో వరికోత మిషన్ దగ్ధమైన ఘటన పెద్దమ్మగడ్డ శివారులో మంగళవారం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా మోతె మండలం నామావరం గ్రామానికి చెందిన పందిరి ఉపేందర్ రెడ్డి తన వరికోత మిషన్‌ను మండలంలోని పాకాల ఆయకట్టు పరిధిలో వరికోతలు కోసేందుకు తీసుకొచ్చాడు. డ్రైవర్‌కు వివాహం కుదరడంతో 4 రోజుల క్రితం పంటపొలాల వద్దే మిషన్‌ను ఉంచి వెళ్లిపోయాడు. మంగళవారం మిషన్ నుంచి మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైరింజన్ వచ్చి మంటలను ఆర్పివేసింది. అప్పటికే వరికోత మిషన్ పూర్తిగా కాలిపోయింది. రూ. 9 లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

సంగెం, జూన్ 3: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. బిక్కోజీనాయక్ తండాకు చెందిన మూడు ఈరు (49) ఇటీవల తన గేదెను విక్రయించాడు. సంపు నిర్మించేందుకు డబ్బులు ఇవ్వాలని అతడి కుమారుడు కోరారు. ఈ క్రమంలో డబ్బులు అడిగినందుకు కొడుకును తిట్టాడు. అనంతరం మనస్తాపంతో ఈరు ఈ నెల 2న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి భార్య మూడు పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జూన్ 3: వరంగల్ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వరంగల్ టౌన్ ఆపరేషన్ డీఈ ఎస్. మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. మెయింటనెన్స్ వల్ల వరంగల్‌లో బుధవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఏఎస్ రెడ్డినగర్, రైల్వేస్టేషన్ ట్రాక్ ఏరియా, మసీద్ ఏరియా, చింతల్ బ్యాంక్ కాలనీ, టీచర్స్ కాలనీ, పుప్పాలగుట్ట, జీఆర్‌గుట్ట, స్టేషన్‌రోడ్డు, సీకేఎం మెటర్నటీ ఆసుపత్రి ఏరియా, అండర్ బ్రిడ్జి, పోస్టాఫీసు, కృష్ణకాలనీ, బీట్‌బజార్, ఎస్‌వీఎన్ రోడ్డు, జేపీఎన్ రోడ్డు, వరంగల్‌చౌరస్తా, డాల్ఫిన్ హోటల్ ఏరియా, గిర్మాజిపేట, కాశీబుగ్గ, శాంతినగర్, మదీనారోడ్డు, పద్మానగర్, హరిరమాదేవి ఏరియా, టెంపుల్ ఏరియా, తిలక్‌రోడ్డులో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

బ్లడ్‌బ్యాంకులో డ్రగ్ కంట్రోల్ తనిఖీలు

వరంగల్‌చౌరస్తా, జూన్ 3: ఎంజీఎం హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్(సీడీఎస్‌సీవో) ఇన్‌స్పెక్టర్ హిమానాయక్, వరంగల్ ఇన్‌చార్జి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ సేకరణ యంత్ర వినియోగానికి అవసరమైన అనుమతుల విషయంలో డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940 ప్రకారం నిబంధనలు అమలు కాలేదని గుర్తించారు. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.

దరఖాస్తుల స్వీకరణలో నిర్లక్ష్యం వద్దు

- అదనపు కలెక్టర్ సంధ్యారాణి
- జిల్లావ్యాప్తంగా భూ భారతి గ్రామసభలు

ఖానాపురం: రంగాపురంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

ఖానాపురం/నెక్కొండ/నల్లబెల్లి/చెన్నారావుపేట/సంగెం/పోచమ్మమైదాన్/గీసుగొండ/పర్వతగిరి/రాయపర్తి, జూన్ 3: భూ భారతి పథకంలో రైతులు అందించే దరఖాస్తుల స్వీకరణలో నిర్లక్ష్యం వహించొద్దని అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఖానాపురం మండలంలోని రంగాపురం, మాటువీ రారం రెవెన్యూ గ్రామాల పరిధిలో నిర్వహించిన గ్రామసభలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, అధికారులకు సూచనలు చేశారు. రైతు సమస్యలను దశలవారీగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. అలాగే, నెక్కొండ మండలంలోని పనికరలో తహసీల్దార్ రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించారు. రైతుల పేర్లలో మార్పులు, చేర్పులు, సవరణలు, భూ విస్తీర్ణం, విరాసత్ సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. సాదాబైనామాల సమస్య పరిష్కారానికి మరింత సమయం పట్టనుందన్నారు. నల్లబెల్లి మండలంలోని రాంపూర్‌లో 16 దరఖాస్తులు, అర్శనపల్లిలో 146 మంది రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. రైతులు తమ సమస్యలు తెలియజేయాలని తహసీల్దార్ ముప్పు కృష్ణ కోరారు. చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడ, లింగారంలో గ్రామసభలను తహసీల్దార్ ఫణికుమార్ ప్రారంభించారు. అక్కల్‌చెడలో 30 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. సంగెం మండలంలో 112 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. మండలంలోని వెంకటాపురంలో 54, తిమ్మాపురంలో 58 దరఖాస్తులు స్వీకరించామన్నారు. నేడు కాట్రపల్లి, చింతలపల్లిలో సదస్సు ఉంటాయని చెప్పారు. వరంగల్ ములుగు రోడ్డులోని ఐశ్వర్య గార్డెన్ సమీపంలో మట్టెవాడ గ్రామానికి చెందిన సదస్సు నిర్వహించారు. 28 మంది రైతులు దరఖాస్తులు అందజేశారని వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ తెలిపారు. గీసుగొండ మండలంలోని కొమ్మాల, పోతురాజుపల్లిలో గ్రామ సదస్సులు ప్రారంభమయ్యాయి. కొమ్మాలలో 114 దరఖాస్తులు, పోతురాజుపల్లిలో 82 దరఖాస్తులు వచ్చాయని వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి తెలిపారు. పర్వతగిరి మండలంలోని తురకల సోమారం, జమాల్‌పురంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి పరిశీలించారు. తురకల సోమవారం 217, జమాలాపురంలో 101 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వెంకటస్వామి తెలిపారు. రాయపర్తి మండలంలోని తిర్మలాయపల్లి, గన్నారంలో గ్రామసభలు నిర్వహించారు. రైతుల నుంచి అర్జీలు స్వీకరించినట్లు తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ తెలిపారు.

ఎనుమాముల మార్కెట్‌ను సందర్శించిన కమిషనర్

వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న కమిషనర్

కాశీబుగ్గ, జూన్ 3: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్, డైరెక్టర్ కె.సురేంద్ర మోహన్ సందర్శించారు. మిర్చి, పత్తి, అపరాలు, పల్లి, పసుపు యార్డుల్లో జరిగే క్రయవిక్రయాల తీరును పరిశీలించారు. అలాగే, మార్కెట్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి రోగుల అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం చాంబర్ ప్రతినిధులతో సమీక్షించారు. ముఖ్యంగా సీసీ కెమెరాల ఏర్పాటు, పారిశుధ్య పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, టాయిలెట్స్ నిర్వహణ సక్రమంగా లేదని తెలిపారు. కార్యక్రమంలో జేడీఎం ఉప్పుల శ్రీనివాస్, డీడీఎం వొడితల పద్మావతి, డీఎంవో కలకోట్ల సురేఖ, కె.అనురాధ, కార్యదర్శి జి.రెడ్యా, చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, వివిధ సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులు, చాంబర్ పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, మార్కెట్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నాగపూరి సారయ్య ఆధ్వర్యంలో కమిషనర్‌ను కలిసి తమ సమస్యలు వివరించారు.

13 నుంచి జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మామిడి హరికృష్ణ

పోచమ్మమైదాన్, జూన్ 3: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక 16వ ఉభయ రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలను వరంగల్‌లో నిర్వహించనున్నారు. వరంగల్‌లోని పోతన విజ్ఞానపీఠం వేదికగా ఈ నెల 13, 14, 15వ తేదీల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ప్రాంగణంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ నాటిక పోటీల కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ కాజీపేట తిరుమలయ్య, జనరల్ సెక్రటరీ ఎన్ఎస్ఆర్ మూర్తి, జాయింట్ సెక్రటరీ కుసుమ సుధాకర్, ఆర్గనైజర్ మాలి విజయ్‌రాజ్, సలలహాదారుడు వడ్డెపల్లి నర్సింగారావు పాల్గొన్నారు.

నాటిక పోటీల వివరాలు..

13న రాత్రి 7.30 గంటలకు మద్దకూరి ఆర్ట్ క్రియేషన్ చిలుకలూరిపేట ఆధ్వర్యంలో మొదటి నాటిక 'మా ఇంట్లో మహాభారతం', రెండో నాటిక రాత్రి 9 గంటలకు తణ్మయ్ ఆర్ట్స్ నిజామాబాద్ వారితో 'చదువు', 14న మొదటి నాటిక రాత్రి 7 గంటలకు చైతన్య భారతి కరీంనగర్ ఆధ్వర్యంలో 'స్వప్నం రాల్చిన అమృతం' రెండో నాటిక రాత్రి 9 గంటలకు స్నేహాంజలి ఆర్ట్స్ పిఠాపురం వారితో 'చింత చచ్చినా', 15న మొదటి నాటిక రాత్రి 7 గంటలకు గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారితో 'అమ్మ చెక్కిన బొమ్మ' రాత్రి 8.30 గంటలకు రెండో నాటిక 'కిడ్నాప్' ప్రదర్శించనున్నారు.

బల్దియాలో ఆ అధికారిదే హవా

జూనియర్ అకౌంట్ ఆఫీసర్‌దే పెత్తనం
మూడున్నరేళ్లుగా చక్రం తిప్పుతున్న అధికారి
అకౌంట్ ఆఫీసర్ ఉన్నా ఆయనంటేనే హడల్
ప్రత్యేకంగా వాహనం కేటాయింపు

వరంగల్, జూన్ 3: బల్దియాలో జూనియర్ అకౌంట్ ఆఫీసర్ తీరే సపరేటు. మూడున్నరేళ్లుగా ఆయన హవా నడుస్తోంది. అకౌంట్ సెక్షన్‌లో తన స్థాయి అధికారులు ఉన్నా ఆయనదే పెత్తనం. ఇటీవల అకౌంట్ అధికారి వచ్చినా తన హవా కొనసాగిస్తున్నారు. సదరు అధికారి తీరుపై అనేక ఆరోపణలు వస్తున్నా ఉన్నతాధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అకౌంట్ సెక్షన్‌లో సదరు అధికారి అంటేనే హడల్. ఇటీవల అకౌంట్ అధికారి బదిలీపై వచ్చినా సెక్షన్‌లో జూనియర్ అకౌంట్ అధికారే చక్రం తిప్పుతున్నారు. అంతా తన చేతులమీదుగా నడువాలని అన్ని సెక్షన్లలో హుకుం జారీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. వసూళ్లతోపాటు సెక్షన్‌లో పెత్తనం చెలాయించడంలో సదరు అధికారి దిట్ట అనేది ప్రచారంలో ఉంది.

జూనియర్‌కు ప్రత్యేక వాహనం

జూనియర్ అకౌంట్ అధికారికి ప్రత్యేక వాహనం కేటాయించే నిబంధనలు లేకున్నా ఆ అధికారికి ప్రత్యేకంగా వాహనాన్ని కేటాయించారు. బల్దియా చరిత్రలో గతంలో జూనియర్ అకౌంట్ అధికారికి వాహనం కేటాయించలేదు. కానీ ప్రస్తుతం అకౌంట్ అధికారికి కాకుండా జూనియర్ అకౌంట్ అధికారికి వాహనం కేటాయించడం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జూనియర్ అకౌంట్ అధికారికి వాహనం కేటాయించి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

పేరుకు అడ్మినిస్ట్రేషన్ విభాగం

బల్దియా అడ్మినిస్ట్రేషన్ విభాగానికి కేటాయించామని చెబుతున్నప్పటికీ వాహనాన్ని పూర్తిగా జూనియర్ అకౌంట్ అధికారి వినియోగిస్తున్నారు. రోజూ వచ్చే టప్పాలతో పాటు సాధారణ పరిపాలన విభాగం అవసరాలకు వాహనాన్ని వినియోగించుకోవాలి. అత్యవసర ఫైళ్లు కమిషనర్ క్యాంపు కార్యాలయానికి తీసుకెళ్లడం, కోర్టు పనులపై వాహనాన్ని వినియోగించేందుకు కేటాయించారు. గతంలో ఉన్న జీపు పాడైపోవడంతో అడ్మిని స్ట్రేషన్ విభాగం కారు కేటాయించారు. అయితే పేరు అడ్మినిస్ట్రేషన్ విభాగానికి అయినా జూనియర్ అకౌంట్ ఆఫీసరే దర్జాగా వాడుతున్నారు. దీనిపై సాధారణ పరిపాలన విభాగం అధికారులను ప్రశ్నిస్తే నోరు మెదపడం లేదు.



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇందిరమ్మ లబ్ధిదారుల రీ సర్వే చేయాలి

రాయపర్తి, జూన్ 3: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల రీ సర్వే చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం కాంగ్రెస్ పార్టీ నేతలతో కమిటీలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. కమిటీలు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలనే ఎంపిక చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పూసమధు, కర్ర రవీందర్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, చిన్నాల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కుందూరు యాదగిరిరెడ్డి, ఉబ్బని సింహాద్రి, చెడుపాక కుమారస్వామి, ఉబ్బని మధు, ఐత రవి, నార్లాపురం రాజు, మహ్మద్ అశ్రఫ్‌పాషా పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

గీసుగొండ, జూన్ 3: ధర్మారం జడ్పీహెచ్ఎస్‌లో 2017 నుంచి 2023 వరకు పని చేసిన ఉపాధ్యాయులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 8 ఏళ్లు కలిసి పాఠశాలలో పని చేసిన టీచర్లు అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కొందరు బదిలీపై వెళ్లగా, మరికొందరు రిటైర్డ్ అయ్యారు. ఈ సందర్భంగా వారంతా ఒకే వేదికపై కలుసుకొని ఆనందంగా గడిపారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

సంగెం, జూన్ 3: వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు సూచించారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్